## నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామ మల్లన్న జాతరలో చాకలి కులానికి చెందిన బేబీ మౌనిక ప్రాణాలు బలిగొన్న ఎనిమిది మంది రెడ్ల పై తక్షణమే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలిద

**వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మెస్పీ జాతీయ నాయకులు.**




**నేలకొండపల్లి /ఖమ్మం /ఫిబ్రవరి 24/(పీపుల్స్ న్యూస్ ):**నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర గ్రామ మల్లన్న జాతరలో చాకలి కులానికి చెందిన బేబీ మౌనిక ప్రాణాలను బలిగొన్న ఎనిమిది మంది రెడ్ల పై వెంటనే చర్యలు తీసుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆ బేబీ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నేలకొండపల్లి ప్రధాన చౌరస్తా లో బేబీ మౌనిక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేలకొండపల్లి మండల ఎంఆర్పిఎస్ కమిటీ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ మండల కమిటీలు ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాజన స్వస్తి పార్టీ జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు వంగూరు ఆనందరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత బలహీన వర్గాల ప్రజల పైన విపరీతంగా దాడులు దౌర్జన్యాలు పెరిగిపోవటానికి ఈ సంఘటన పరాకాష్టగా మిగులుతుందని స్పష్టం చేసినారు కోదాడలో కర్ల రాజేష్ లాకప్ డెత్ సంఘటన మొదలుకొని నేటి వరకు అనేక హత్యలు అత్యాచారాల దాడుల్లో దౌర్జన్యాలకు అగ్రకుల అహంకారుల దుర్మార్గాలకు నిలయంగా తెలంగాణ రాష్ట్రం మిగిలిందని తెలియజేసినారు రాష్ట్ర ముఖ్య మంత్రి తక్షణం స్పందించి మౌనిక ప్రాణాలను బలిగొన్న దుర్మార్గులపై వెంటనే చర్యలు చేపట్టే విధంగా పోలీస్ శాఖ ను ఆదేశిం చాలని ఆయన డిమాండ్ చేసినారు కొమ్మెర గ్రామం మల్లన్న జాతరలో కుల వివక్షతకు గురై రెండు నెలలు నిండని పసిపాప ప్రాణాలను బలిగొన్న దుర్మార్గులను అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించేంతవరకు ఆ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చివరకు అంటూ పోరాడుతామని ఆనందరావు మాదిగ తెలియజేసినారుఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుడిపాటి ముక్కంటి మాదిగ ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్ట పెంజర బాలస్వామి మాదిగ ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ల వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండలాధ్యక్షులు రాయబారపు గురవయ్య మాదిగ ఎంఎస్పి మార్పిఎస్ నాయకులు బండి కరుణాకర్ మాదిగ సూదుల ఉపేందర్ మాదిగ తోళ్ల జానకి మాదిగ తోళ్ల బాబు మాదిగ తోళ్ల ప్రకాశం మాదిగ బీసీ నాయకులు, బాలిన లింగయ్య యాదవ్, కృష్ణమూర్తి కృష్ణ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**







**సనత్ నగర్, ఫిబ్రవరి 24 (పీపుల్స్ న్యూస్) :** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం సాయంత్రం బేగంపేట లోని పాటిగడ్డ లో బి ఆర్ ఎస్ నాయకులు నాని ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం లు ఎంతో పవిత్రంగా జరుపుకునే రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరీ, సోదరులు నెలరోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేపడతారని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు చేపట్టిన వారికి కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందును ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, నిర్వాహకులు నాని, డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు నరేందర్, ఆరీఫ్, శేఖర్, మోయిన్, హాబీబ్, మహిళా నాయకురాలు నసీమా పా తదితరులు పాల్గొన్నారు.

# అస్సాం పిసిసి అధ్యక్షుడు గౌరవ్ గొగై తో కర్కనాగరాజు భేటీ

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 24 (పీపుల్స్ న్యూస్) :** అస్సాం పిసిసి అధ్యక్షుడు గౌరవ్ గొగై తో కర్కనాగరాజు భేటీ అయ్యారు. డిల్లీ లో జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో అస్సాం మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగై కుమారుడైన ప్రస్తుత పిసిసి అధ్యక్షుడు , స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ గౌరవ్ గొగై తో కర్కనాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి వారి తో భేటీ అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అస్సాం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుంది అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అండగా ఉంటారని కార్మిక వర్గాలు కూడా మద్దత్తు ఇస్తున్నాయని అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని రాష్ట్రం లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగరాజు పాల్గొన్నారు.




# నకిలీ పత్రాలతో... కబ్జా !

**తప్పుడు పత్రాలతో కోర్టులను మోసం.!**
**వక్ఫ్ ల్యాండ్స్ ప్రవేటు వ్యక్తులపై ఎలా..?**
**ధరణిలో ఏకంగా పట్టానే ఉంది.**
**కోట్ల విలువ చేసే భూమిని కథం చేశారు.**
**విలువైన భూములపై హైడ్రా దృష్టి సారించాలి.**









**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 24 (పీపుల్స్ న్యూస్):**కొందరు ముస్లిం వ్యక్తులు వారి ఆస్తిని దాతృత్వానికి, విద్యాభివృద్ధికి, సమాజ సేవ కోసం కేటాయిస్తే.. మరికొందరు వాటిని కబ్జా చేసి ప్లాట్ గా మలిచి సొమ్ము చేసుకుంటున్న ఘటన వెలుగులోకి వచ్చింది. దుండిగల్ రెవెన్యూ పరిధిలోని బౌరంపేట లో ఉన్న సర్వే నెంబర్ 663, 664, 665, 716 నంబర్లలో జరుగుతున్న తతంగమిది. 1989 వక్ఫ్ బోర్డ్ కింద ఉన్న ఈ స్థలం ప్రస్తుతం కొందరు కబ్జా చేసి క్రయ విక్రయాలు జరిపారు. అసలు వక్ఫ్ భూములు అమ్మడం గాని, కొనడం గానీ జరగకూడదు. కానీ తప్పుడు పత్రాలు సృష్టించి కోర్టులను, న్యాయ స్థానాలను తప్పుదోవపట్టించి సదరు కబ్జా రాయుళ్ళు అక్రమంగా వందల కోట్ల భూములను కొట్టేస్తున్నారు.

**2 ఎకరాల 19 గుంటలు... ఎవరిది..?**

నగరంలో స్థలాలు రేట్లు అమాంతంగా పెరిగిపోవడంతో ఎక్కడికక్కడ కబ్జా రాయుళ్ల ఆక్రమణలు చేసేందుకు ముందుకు దూకుతున్నారు. ఈ క్రమంలోనే బౌరంపేటలో విలువైన సుమారు రెండు ఎకరాల 19 గుంటలు స్థలం కబ్జా కోరల్లో చిక్కుకున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. సర్వేనెంబర్ 663: 1.32 గుంటలు,644: 25 గుంటలు,665 : 37 గుంటలు,716: 25 గుంటలు 16/2/1989 వరకు రికార్డులో వక్ఫ్ భూమిగా ఉండగా ప్రస్తుతం వాటి స్థానంలో ప్రైవేట్ ల్యాండ్ గా చూపించడం వెనుక ఎవరున్నారు అన్నది ప్రశ్నగా మిగిలింది. ఇప్పటికైనా దుండిగల్ రెవెన్యూ అధికారులు ఈ సర్వే నెంబర్లపై దృష్టి పెట్టి దాతృత్వానికి ఇచ్చినటువంటి వక్ఫ్ ల్యాండ్లను, ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు.

**బౌరంపేట లోనే అత్యంత ఖరీదైన స్థలం..!**

బౌరంపేటలో కోట్ల రూపాయల విలువ చేసే ప్రైమ్ ల్యాండ్పై కబ్జా యత్నం జరుగుతోందన్న ఆరోపణలు స్థానికుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. నగరానికి సమీపంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో ఎదురుగా అంతర్జాతీయ పాఠశాలలు, చుట్టుపక్కల విల్లా ప్రాజెక్టులు ఉండటంతో భూమి విలువ అమాంతం పెరిగింది.స్థానికుల వివరాల ప్రకారం, పాత రికార్డులో వక్ఫ్ కింద ఉండగా నకిలీ పత్రాలు సృష్టించి భూమిని తమదిగా చూపించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇటీవల కొందరు వ్యక్తులు భూమిలో డంపింగ్



చేసి కన్స్ట్రక్షన్ చేసేందుకు అదునుగా స్థలాన్ని సిద్ధంగా చేయడం పలువురుని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నించడం అన్యాయం" అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూమి విలువ కోట్లలో ఉండటంతో ప్రణాళికాబద్ధంగా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నా

**మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**






**సనత్ నగర్, ఫిబ్రవరి 24 (పీపుల్స్ న్యూస్) :** నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం బన్సీలాల్ పేట డివిజన్ లో పర్యటించి 68 లక్షల రూపాయల వ్యయంతో 3 ప్రాంతాలలో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ముందుగా ఆల్ఫతా హోటల్ వద్ద 20.50 లక్షల రూపాయల వ్యయంతో, న్యూ బోయిగూడలోని టింబర్ డిపో లైన్ లో 31 లక్షల వ్యయంతో, కల్లు కాంపౌండ్ వద్ద 16.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఆయా ప్రాంతాలలో స్థానిక ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ ప్రాంతంలో నిర్మిస్తున్న రోడ్డు పనులు నాణ్యతగా, సక్రమంగా జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని స్థానిక ప్రజలకు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలలో మెయిన్ రోడ్, ఇంటర్నల్ రోడ్లు అనే తేడా లేకుండా అన్ని రహదారులను అభివృద్ధి చేస్తూ వస్తున్నట్లు చెప్పారు. 2014 కు ముందు నియోజకవర్గ పరిధిలో సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని చెప్పారు. తాను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత నుండే కోట్లాది రూపాయలు వ్యయం చేసి రోడ్ల నిర్మాణం, విస్తరణ, డ్రైనేజీ, వాటర్ నూతన పైప్ లైన్ ల నిర్మాణం, అవసరమైన చోట్ల పైప్ లైన్ ల సామర్ధ్యం పెంపు వంటి పనులు చేపట్టి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధి లో సనత్ నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో పని చేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జీఎం వినోద్, జీహెచ్ఎంసీ ఎఈ చంద్రశేఖర్, పద్మారావు నగర్ బిఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు లక్ష్మీపతి, ఏసూరి మహేష్, అంబులెన్స్ సురేష్, మహేందర్ గౌడ్, ప్రేమ్, సుధాకర్ రెడ్డి, వెంకటరమణ, శ్రీకాంత్ రెడ్డి, కొత్తూరు వెంకట్, గజ్జెల శ్రీనివాస్, ముక్కా శ్రీనివాస్, అబ్బాస్, రంజిత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# కోఠిలో దోపిడీకి పాల్పడిన అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు





## ఇద్దరు అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 24, (పీపుల్స్ న్యూస్) :** కోఠి ఎస్బీఐ ఏటీఎం వద్ద తుపాకీతో కాల్పులు జరిపి రూ. 6 లక్షల నగదు దోచుకున్న అంతర్రాష్ట్ర ముఠాను హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ , సుల్తాన్ బజార్ పోలీసులు సంయుక్త ఆపరేషన్లో అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ సిటీ టాస్క్ ఫోర్స్ డీసీపీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, వెల్లడించారు. ఉత్తరప్రదేశ్కు చెందిన ఫుర్కాన్ అహ్మద్ (36), హైదరాబాద్లో నివసిస్తున్న మహమ్మద్ తయబ్ త్యాగి (30) ఉన్నారు. వీరి నుంచి ఒక నాటు తుపాకీ 35 సజీవ తూటాలు, 2 మ్యాగజైన్లు, రూ. 2,38,000 నగదు మరియు 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరో ఐదుగురు నిందితులు (ఫహీమ్ అహ్మద్, నౌషాద్, ఆబిద్, డానిష్ త్యాగి, మహమ్మద్ మత్లూబ్) పరారీలో ఉన్నారు. నిందితుడు తయబ్ త్యాగి నగరంలో ఓలా/ఉబర్ డ్రైవర్గా పనిచేస్తూ, కోఠి, అబిడ్స్ ప్రాంతాల్లో తెల్లవారుజామున నగదు డిపాజిట్ చేసే వారిని గమనించి దోపిడీకి పథకం వేశాడు. ఇందుకోసం ఉత్తరప్రదేశ్ నుండి తన బంధువులను, నేర చరిత్ర కలిగిన ముఠాను పిలిపించాడు. జనవరి 31న బాధితుడిపై కాల్పులు జరిపి నగదు సంచులతో పరారయ్యారు. ఈ క్లిష్టమైన కేసును ఛేదించడంలో డీసీపీ, టాస్క్ ఫోర్స్ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పర్యవేక్షణ లో ఖైరతాబాద్ జోన్ డీసీపీకె. శిల్పవల్లి , సుల్తాన్ బజార్ ఏసీపీ మత్తయ్య , సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ కె. చంద్రశేఖర్ , ఖైరతాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎన్. రంజిత్ కుమార్ గౌడ్, సికింద్రాబాద్ టాస్క్ ఫోర్స్ ఎస్ఐ పి. జ్ఞానదీప్, ఖైరతాబాద్ జోన్ ఎస్ఐ జి. శ్రీకాంత్, సుల్తాన్ బజార్ ఇన్స్పెక్టర్ జి. నరేష్ అధికారుల బృందం కీలక పాత్ర పోషించింది మొత్తం 6 ప్రత్యేక బృందాలు ఏర్పడి శాస్త్రీయ ఆధారాలు, ఇంటెలిజెన్స్ సమాచారం సేకరించి నిందితులను షాహీన్ నగర్ వద్ద అదుపులోకి తీసుకున్నాయి. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని డీసీపీ తెలిపారు.

